భక్తిభావంతో మానసిక ప్రశాంతత

● నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేటలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, జనవరి 24 : భక్తిభావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో భ్రమరాంభసమేత మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మఠం శశిధర్, నిఖిల్‌స్వామి ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు, గణపతిపూజ, ఎదుర్కోలు, కల్యాణం జరిపారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, ఎంపీటీసీలు గొరిగే నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, నాయకులు నీల దయాకర్, బండెల రాములు, సాల్వేరు అశోక్, గోదాసు సుగ్రీవులు, పోతరాజు సాయికుమార్, జాడ సంతోష్‌కుమార్, మిర్యాల మల్లేశం, రామిని లక్ష్మణ్, రాము, అమర్ ఉన్నారు.

పరామర్శిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

సంతోశ్‌రెడ్డికి మాజీ ప్రభుత్వ విప్ సునీత పరామర్శ

తుర్కపల్లి, జనవరి 24 : తుర్కపల్లికి చెందిన బోరెడ్డి సంతోశ్‌రెడ్డి తల్లి సరోజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బుధవారం సరోజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట మాజీ ఎంపీపీ బొరెడ్డి రాంరెడ్డి, ఎంపీటీసీ వనజాహన్మంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు భాస్కర్ నాయక్, గడ్డమీది యాదగిరి, బండారు రవి, వెంకట్‌స్వామి పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మంగమ్మ

రాజకీయాలకతీతంగా మండల అభివృద్ధి సహకరించాలి

● ఎంపీపీ మంగమ్మ

ఆత్మకూరు(ఎం), జనవరి 24 : రాజకీయాలకతీతంగా మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి చెందడం సంతోషంగా ఉన్నదన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని కోరారు. జడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ నిరంజన్‌వళి, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ, డిప్యూటీ తాసీల్దార్ షఫీయుద్దీన్, ఎంపీఓ పద్మావతి, పీఆర్ డీఈ రాంకిషన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం... మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అన్ని గ్రామాల సర్పంచులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తండా మంగమ్మ, జడ్పీటీసీ నరేందర్‌గుప్తా వారిని ఘనంగా సన్మానించారు.

బడి బయటి పిల్లల సర్వే

బొమ్మలరామారం, జనవరి 24 : మండలంలోని చీకటిమామిడి, సోలిపేట, లక్ష్మీతండా, బండకాడిపల్లిలో బుధవారం బడి బయటి పిల్లల సర్వే నిర్వహించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లల కోసం బట్టీల సమీపంలో వర్క్ సైట్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళికను రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు ఎర్రోళ్ల జహంగీర్, కొండోజు విశ్వరూపం, శ్రీహరి పాల్గొన్నారు.

వృద్ధులకు చేతికర్రల పంపిణీ

వృద్ధులకు చేతికర్రలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ అనూరాధ

యాదగిరిగుట్ట, జనవరి 24 : యాదగిరిగుట్ట మండలంలోని చొల్లేరులో ఆరుట్ల ఫౌండేషన్ సౌజన్యంతో జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, సర్పంచ్ తోటకూరి బీరయ్య బుధవారం 300 మంది వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వద్దిగళ్ల బాబు, గవ్వల భాస్కర్, కొక్కలకొండ దేవేందర్, చిన్నకందుకూరు ఉప సర్పంచ్ మహేందర్ పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లిలో గుర్తుతెలియని మృతదేహం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 24 : మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి శివారులో బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డిపల్లి శివారులో గల కాల్వలో గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. వ్యక్తి వయస్సు 35 సంవత్సరాలు ఉంటుందని, మృతదేహం ఆనవాళ్లు దొరకకుండా కాల్చివేశారని, 5.4 ఫీట్ల ఎత్తు, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, మెరూన్ కలర్ టీ షర్ట్ ధరించినట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు రూరల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ కోరారు. సంఘటనా స్థలాన్ని భువనగిరి ఏసీపీ సాయిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలించారు.

ఏప్రిల్ 14 వరకు అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్, జనవరి 24 : పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవన నిర్మాణ పనులను ఏప్రిల్ 14 వరకు పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటునట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి స్టడీ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. అదనంగా మారో కోటి రూపాయల నిధులతో అధునాతనంగా నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. భవనానికి ముందు భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తే ఆదాయం సమకూరుతుందన్నారు. ప్రహరీ, వాహనాల పార్కింగ్, పార్క్‌తో సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఆయన వెంట నాయకులు నాగారం అంజయ్య, బుట్టు రాంచంద్రయ్య, తంగళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, ఈరపాక నర్సింహ, ప్రదీప్, దేవేందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి కలెక్టరేట్ : ఉద్యోగ సంఘాల క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు కె జెండగే

భువనగిరి కలెక్టరేట్ : పట్టణంలోని కలెక్టరేట్‌లో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు కె జెండగే ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డీఓ అమరేందర్, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని భువనగిరి గ్రేస్ చిల్డ్రెన్ హోమ్‌లో మండల పాస్టర్ల ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రవి, వెంకటేశ్వర్లు, పాస్టర్లు జాన్ ప్రసాద్, దినకర్, పాల్‌రాజ్, సుదర్శన్, డేవిడ్, సుధాకర్, జాన్సన్ పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు

వలిగొండ, జనవరి 24 : ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాతాళ్లగూడెంలో ఎమ్మెల్సీ నీడీపీ నిధులు రూ.13.50 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్, జాలుకాల్వలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో పోచంపల్లి నుంచి వలిగొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని తెలిపారు. బునాదిగాని, ధర్మారెడ్డిపల్లి కాల్వలకు నిధులు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాలరాజు ఉమాబాలనర్సింహ, సర్పంచులు సందీప్‌కుమార్, మల్లేశం, ఎంపీటీసీ నర్సింహ, సత్తిరెడ్డి, యుగందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాల్వ పరిశీలన

మండలంలోని గొల్నేపల్లిలో ధర్మారెడ్డిపల్లి కాల్వను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. కాల్వకు మరమ్మతులు చేయించి గొల్నేపల్లి రామసముద్రం చెరువు నింపాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గొల్నేపల్లి సర్పంచ్ గూడూరు శివశాంత్‌రెడ్డి మాతృమూర్తి సదా లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాచకొండను టెంపుల్ సిటీగా మార్చాలి

● ఎమ్మెలే రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల వినతి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 24 : రాచకొండను టెంపుల్ సిటీగా మార్చాలని కోరుతూ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అలాగే మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించాలని, అన్యాక్రాంతమవుతున్న రాచకొండ భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఏపూరి సతీశ్, కవిత జగన్, సభావట్ గోవర్ధన్, శ్రీను పాల్గొన్నారు.

నేడు లక్కారంలో నాడి వైద్య పరీక్షలు

చౌటుప్పల్, జనవరి 24 : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గీతా గోశాలలో గురువారం ఉచిత నాడి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు గోశాల నిర్వాహకుడు నూనె శ్రీనివాస్‌యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు వైద్య శిబిరం ప్రారంభమవుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), జనవరి 24 : మండల కేంద్రానికి చెందిన మాటూరి గణేశ్ తండ్రి రామనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో బుధవారం రూ.51 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు ప్రతికంఠం శంతన్‌రాజు, ఎలిమినేటి మురళికృష్ణ, మాజీ అధ్యక్షుడు భాస్కర్, ప్రదీప్, మహేందర్‌రెడ్డి, మల్లికార్జున్, సతీశ్, విశాల్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకికి చెందిన వనం నర్సమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా.. ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

కుక్కల దాడిలో 8 గొర్రెలు మృతి

రాజాపేట, జనవరి 24 : మండలంలోని సోమారంలో పుప్పల బాలనర్సయ్య గొర్రెల దొడ్డిపై మంగళవారం రాత్రి కుక్కలు దాడి చేయగా ఎనిమిది గొర్రెలు మృతి చెందాయి. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

ఇస్తారికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

మోటకొండూర్, జనవరి 24 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సీస ఇస్తారి తల్లి ఎల్లమ్మ ఇటీవల మృతి చెందగా.. పార్టీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ బుధవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, నాయకులు ఉన్నారు.

జాలలో వైద్య శిబిరం

రాజాపేట, జనవరి 24 : మండలంలోని జాలలో ఆర్‌వీఎం చారిటబుల్ ట్రస్ట్ దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 224 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింహులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

● రామన్నపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందన

రామన్నపేట: న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి చందన

రామన్నపేట, జనవరి 24 : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని రామన్నపేట అడిషనల్ సివిల్ జడ్జి ఎస్.చందన అన్నారు. బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. విద్యార్థినులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. న్యాయవాది మామిడి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, దంతూరి సత్తయ్య, బాలగోని సాయి, కోర్టు కానిస్టేబుల్ చారి, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు పౌష్టికాహారం లోపం వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అలివేలు, వసంత, రాణి, కాటంరాజు, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆడపిల్లల్లో సామాజిక అవగాహన పెంచాలి

● జడ్పీటీసీ ప్రణితాపింగళ్‌రెడ్డి

బీబీనగర్, జనవరి 24 : ఆడపిల్లల్లో సామాజిక అవగాహన పెంపొందించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్మన్, జడ్పీటీసీ గోలి ప్రణితాపింగళ్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాజంలో బాలికల సంరక్షణ, బాలికల హక్కులు, వైద్య సంరక్షణ, విద్య, పోషకాహారం, వివాహం సామాజిక ఎదుగుదల వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం యాదాద్రి జిల్లా కో ఆర్డినేటర్ హర్ష, జెండర్ స్పెషలిస్ట్ నిఖిత పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జడ్పీటీసీ ప్రణితాపింగళ్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లిలో ధర్నా చేస్తున్న టై అండ్ డై అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు

చేనేత రంగాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించం

● టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్

● భూదాన్‌పోచంపల్లిలో ధర్నా

భూదాన్‌పోచంపల్లి, జనవరి 24 : చేనేత రంగాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ అన్నారు. పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ పేరుతో నకిలీ పట్టుచీరలు అమ్ముతున్నారని అధికారులు వస్త్ర దుకాణాల్లో తనిఖీలు చేసి అవగాహన రాహిత్యంతో మాట్లాడడాన్ని నిరసిస్తూ భూదాన్‌పోచంపల్లిలో టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా చేనేత వృత్తిని నమ్ముకుని మగ్గంపై నాణ్యతతో వస్త్రాలను రూపొందించడం జరుగుతుందని, చేనేత పరిశ్రమపై వేలాది మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. మారుతున్న కాలానుగుణంగా వస్త్రాలను కొత్తగా తయారు చేస్తున్నామని, పేక దారంతో తయారైన వస్త్రాన్ని దుకాణాల్లో విక్రయిస్తున్నట్లు వివరించారు. అహ్మదాబాద్, సూరత్ ప్రాంతాల్లో కొందరు బడా మిల్లుల వ్యాపారులు ప్రింటెడ్ చీరలు తయారు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ చేనేత పరిశ్రమను సంక్షోభంలోకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత రంగ పరిరక్షణ కోసం వ్యాపారులు, కళాకారులు, సంఘ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టై అండ్ డై అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భారత లవకుమార్, ప్రతినిధులు భోగ విష్ణు, సీత లక్ష్మణ్, కర్నాటి నర్సింహ, రాపోలు శ్రీనివాస్, ఈపూరి ముత్యాలు, ముస్కూరి నర్సింహ, సురపల్లి రమేశ్, గుండు ఉప్పలయ్య, సంగెం చంద్రయ్య, కర్నాటి బాలరాజు, గంజి యుగంధర్, సురపల్లి రాము, వనం శంకర్, భారత ఆంజనేయులు, మంగళపల్లి శ్రీహరి, కూరపాటి స్వామి, నామాల కృష్ణమూర్తి, భారత భూషణం, మెరుగు శశికళ, ఎరవ నీలమ్మ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పాడె మోసిన రంగారెడ్డి కలెక్టర్ శశాంక

పెద్దనాన్న అంత్యక్రియల్లో పాడె మోస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

గుండాల, జనవరి 24 : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కొండూరు శశాంక గుండాల మండల కేంద్రంలో బుధవారం తన పెద్దనాన్న కొండూరు పురుషోత్తం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్మశాన వాటిక వరకు పాడె మోశారు. కలెక్టర్ శశాంక పెద్దపడిశాల స్వగ్రామం.

ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

మైలారంలో ముదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ అరుణ

బొమ్మలరామారం, జనవరి 24 : మండలంలోని మైలారంలో సీడీపీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని బుధవారం సర్పంచ్ వడ్లకొండ అరుణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బోయిని లత, బీఆర్ఎస్ నాయకులు వడ్లకొండ ఆనంద్, బోయిని నర్సింహ, మాదిరెడ్డి ముకుందారెడ్డి, బండ వెంకటేశం, బుడమ శ్రీశైలం, గిరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రామిడి శ్రవణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లెబోయిన రఘురాం యాదవ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చౌటుప్పల్, జనవరి 24 : పట్టణంలోని లక్కారం ఫీడర్ పరిధిలో గల హనుమాన్‌నగర్, సుందరయ్య కాలనీ, ఎంపీడీఓ ఆఫీస్ రోడ్డులో గురువారం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాజుల సతీశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

● తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ దీప్తి

యాదగిరిగుట్ట, జనవరి 24 : ఆగ్రోస్ నిర్వాహకులు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ దీప్తి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆలేరు మండలంలోని కొలనుపాకలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి ఎరువుల స్టాక్, రిజిస్టర్లను పరిశీలించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికు తీవ్రగాయాలు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 24 : మండల కేంద్రంలో బుధవారం ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన వీరమళ్ల నర్సింహ విద్యుత్ శాఖలో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. జనగామ గ్రామానికి బైక్‌పై వెళ్తుండుగా నారాయణపురం చివరన మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో నర్సింహకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

భువనగిరి ఎంపీపీపై అవిశ్వాస తేదీని ప్రకటించాలి

● ఏఓ జగన్‌మోహన్‌కు ఎంపీటీసీల వినతి



కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీలు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 24 : భువనగిరి ఎంపీపీ నరాల నిర్మలపై అవిశ్వాస సమావేశ తేదీని ప్రకటించాలని జడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య ఆధ్వర్యంలో ఎంపీటీసీలు కలెక్టర్ కార్యాలయ ఏఓ జగన్మోహన్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు సామల వెంకటేశ్, ఉడత శారదాఆంజనేయులు, కంచి లలితామల్లయ్య, గునుగుంట్ల కల్పనాశ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విద్యార్థినికి మందులు, స్కూల్ బ్యాగ్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ భూలక్ష్మి, దివీస్ అధికారులు

చౌటుప్పల్ రూరల్, జనవరి 24 : మండలంలోని పెద్దకొండూరు, మసీదుగుడెం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం దివీస్ పరిశ్రమ అధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మసీదుగూడెం సర్పంచ్ వాకిటి భూలక్ష్మి, డాక్టర్ జయంత్‌కుమార్, దివీస్ అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

చౌటుప్పల్ రూరల్, జనవరి 24 : మండలంలోని ధర్మోజిగూడెంలో చౌటుప్పల్ వెస్ట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సీఐ దేవేందర్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పబ్బు రాజు, అంజయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

ఉపాధి హామి సామాజిక తనిఖీ

చౌటుప్పల్ రూరల్, జనవరి 24 : చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఈజీఎస్ 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 26 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. ఏపీడీ శ్యామల, ఎంపీడీఓ సందీప్ కుమార్ పాల్గొన్నారు.